చౌదరి ధరమ్ సింగ్ రాఠీ
వర్సెస్
పంజాబ్ రాష్ట్రం మరియు ఇతరుల

1957
నవంబర్ 25

[సుధీ రంజన్ దాస్ (CJ) వెంకటరామ అయ్యర్, ఎస్ కె దాస్, గజేంద్రగడ్కర్, ఎ.కె సర్కార్, న్యాయమూర్తులు]

నివారణ మరియు నిర్బంధం– సలహా బోర్డు తన నివేదికను నిర్దేశించిన గడువులోగా సమర్పిణలో వైఫల్యం, –ప్రభావం – ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (నెం. IV ఆఫ్ 1950) లోని సెక్షన్ . 10, 11 ప్రకారం నిర్బంధితుడి విడుదల.

**ముఖ్య గమనిక:**

అడ్వైజరీ బోర్డు తన నివేదికను నిర్దేశిత గడువులోగా ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ లోని సెక్షన్10 లోని ఈ విభాగము నిర్బంధితుడి గూ రించి అత్యంత ప్రాముఖ్యత కలిగిఉన్నది మరియు బోర్డు అలా చేయడంలో విఫలమైతే తదుపరి నిర్బంధము చట్టవిరుద్ధగా మారుతుందని సమర్పించడం జరిగింది.

పర్యవసానంగా నిర్బంధితుడి (డిటెన్యూ) కేసు ఏమనగా అడ్వైజరీ బోర్డు పది వారాల్లో నిర్బంధానికి సంబంధించి తమ నివేదికను సమర్పించలేదు , అట్టి నిర్బంధము చట్ట విరుద్ధంగా మారిందని మరియు కౌంటర్–అఫిడావిట్ దాఖలు చేసి నా, ఈ కేసును పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేయలేదు. నిర్బంధితుడి (డిటెన్యూ) తప్పనిసరిగా స్వేచ్ఛ కల్పించాలి.

**తీర్పు:**

ఒరిజినల్ జురిస్డిక్షన్ : పిటిషన్ నెం. 135/1957 (రాజ్యాంగంలోని అధికరణం 32 ప్రకారం హేబియస్ కార్పస్ రిట్ స్వభావం కలిగిఉన్న రిట్ పిటిషన్ దాఖలు).

**పిటిషనర్ తరఫున ఎన్.సి.చటర్.జీ నౌనిత్ లాల్**
**ప్రతివాదుల తరఫున ఎన్.ఎస్. బింద్రా మరియు టి.ఎం.సేన్**
**1957 నవంబర్ 25 న కోర్టు తీర్పును ప్రధాన న్యాయమూర్తి దాస్‌ద్వారా అందించబడినది:–**

ఇది ఆగస్ట్ 18, 1957న ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ లోని సెక్షన్ 3 క్రింద, జిల్లా మేజిస్ట్రేట్ కర్నూల్ ద్వారా జారీ చేసిన ఉత్తర్వుతో నిర్బంధించబడిన పిటిషనర్ దాఖలు చేసిన హెబియస్ కార్పస్ రిట్ స్వభావం కలిగిఉన్న రిట్ దరఖాస్తు, మరియు దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 29, 1957న ఆమోదించింది.

పిటిషనర్ తన పిటిషన్ లోని పేరా 10(xii) లో అడ్వైజరీ బోర్డు ముందు తన విజ్ఞప్తిని చేశారు, వ్యక్తిగతంగా రెండుసార్లు హాజరైయ్యారని పిటిషన్ లో పేర్కొన్నారు. బోర్డు ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయనందున అతని నిర్బంధం చట్టవిరుద్ధంగా మరియు చెడుగా మారిందని వాదించారు. ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం, అడ్వైజరీ బోర్డు ద్వారా పరిశీలించిన తరువాత అందులో నిర్దేశించిన విధంగా నిర్బంధ ము యొక్క తేదీ నుండి పది వారాల్లోగా, తమ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని సమర్పించబడి నది. చట్టంలోని సెక్షన్ 11 క్రింద రూపొందించబడిన నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. సమర్పించిన ని వేదిక నిర్బంధానికి వ్యతిరేకంగా ఉన్నట్లయితే, ప్రభుత్వం తక్షణమే నిర్బంధితుడిని విడుదల చేయడం తప్ప మరో మార్గం లేదు. అలాంటప్పుడు నివేదిక సమర్పణలో ఆలస్యం జరిగినప్పుడు నిర్బంధాన్ని సూచించిన కాలానికి మించి పొడిగించడానికి దారితీయవచ్చు, సెక్షన్ 11 లో చదివబడిన విధంగా సెక్షన్ 10లో సంభవించే "వెంటనే" అను వ్యక్తీకరణ ద్వారా సూచించబడినదని నివేదించవచ్చు. మరోవైపు ప్రభుత్వం నిర్బంధ నివేదికను ఆమోదించినట్లయితే, నిర్బంధాన్ని కొనసాగించాలని నిర్ణయించవచ్చు కానీ నిర్బంధాన్ని కొనసాగించే అధికారం లేదు, ఒకవేళ నిర్బంధాన్ని కొనసాగించాలని నిర్ణయించినట్లయితే, అటువంటి నిర్బంధ కాలాన్ని నిర్ణయించాల్సి ఉంటుంది. ఈ సందర్భంలో నివేదిక సమర్పణలో జాప్యం జరిగినప్పుడు, నిర్బంధం కొనసాగింపుపై రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇవ్వబడిన నిర్ణయం యొక్క ప్రయోజనాన్ని నిర్బంధితుడు కోల్పోతారు. అందువల్ల, చట్టము నిర్దేశించిన వ్యవధిలోగా నివేదికను రూపొందించడం అనేది నిర్బంధితుడికి అత్యంత ముఖ్యమైనది మరియు సకాలంలో నివేదికను రూపొందించడంలో వైఫల్య ము జరిగితే, చట్టవిరుద్ధంగా నిర్బంధాన్ని పొడిగించే ప్రభావాన్ని కలిగి ఉంటుంది మరియు, పది వారాల గడువు ముగిసిన తర్వాత, చట్టం ద్వారా నిర్దేశించబడిన విధానానికి అనుగుణంగా కాకుండా నిర్బంధితుడు, తన వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోయినట్లుగా ఫిర్యాదు చేయవచ్చు. ఈ కేసులో అడ్వైజరీ బోర్డు నివేదిక దాఖలు చేయడానికి పది వారాల గడువు 1957 అక్టోబర్ 27తో ముగుస్తుంది. ఈ పిటిషన్ నవంబర్ 8, 1957న దాఖలు చేయబడింది. అక్టోబర్ 28, 1957 నుండి, నిర్బంధ కాలం చట్టవిరుద్ధ ముగా మారింది మరియు నిర్బంధితుడు, దానిపై ఫిర్యాదు చేయవచ్చు ని పిటిషన్ యొక్క lO(xii)పేరాలో పేర్కొన్నారు. బోర్డు త మ నివేదికను సమర్పించలేదని పిటిషన్ లో ఎటువంటి ఆరోపణలు చేయబడలేదు మరియు బోర్డు ఏ విధమైన ఉత్తర్వులు జారీ చేయలేదని రాష్ట్రం తరఫున హాజరైన ప్రజ్ఞ న్యాయవాది సమర్పించారు. ప్రజ్ఞ న్యాయవాది సలహా మేరకు, బోర్డ నివేదికను సమర్పించలేదని పిటిషనర్ పేర్కొ నివుంటే, రాష్ట్ర ప్రభుత్వ ము ద్వారా ఈ ఆరోపణ లను పరిష్కరించబడేవని ఆశించవచ్చు. చట్టం లోని సెక్షన్ 10 క్రింద నిర్బంధాన్ని కొనసాగించడానికిగాను

లేదా నిలిపివేయడానికిగాను బోర్డుకు ఎటువంటి ఉత్తర్వులు జారీ చేసే అధికారం లేదు కానీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించాల్సిన బాధ్యత మాత్రమే వుంది . ఈ నేపధ్యంలో 10 (xii) పేరాను చదివినట్లయితే, పిటిషనర్ యొక్క ఫిర్యాదు లోని సారాంశాన్ని సూచిస్తుంది, ఏమనగా నిర్ణీత కాలవ్యవధిలోపు బోర్డు తన నివేదికను సమర్పించలేదు అందువలన , అతని నిర్బంధం చట్టవిరుద్ధంగా మారింది. రాష్ట్రం తరపున హాజరైన న్యాయవాది, నివేదిక నిర్ణీత వ్యవధిలోగా సమర్పించబడిందా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు సమయము కావాలని కోరారు.

ఈ కేసు యొక్క పరిస్థితులలో ఎటువంటి వాయిదాను ఆశించలేము. బోర్డు తన కర్తవ్యాన్ని నిర్వర్తించనందున నిర్బంధము చట్టవిరుద్ధముగా మరియు చేడుగా వర్గీకరించబడిందని ఖచ్చితముగా పిటిషన్ లో ఆరోపణలు పేర్కొన బడినదవి, కానీ ఈ పేరాగ్రాఫ్, రెండు అఫిడవిట్లు లోనూ ఈ విషయాన్ని పరిష్కారించడానికి, ప్రతిపక్షంలో దాఖలు చేయలేదు. పిటిషనర్ కేసు లో దీని గురించి ఎలాంటి అపార్థాలకు అవకాశం లేదు . ఈ పరిస్థితులలో మా అభిప్రాయము ప్రకారం వాయిదా మంజూరు చేయడానికి సరైన కారణ ము చూపబడలేదని చెప్పవచ్చు. చట్టంలోని సెక్షన్ 10లో నిర్దేశించిన విధానాన్ని పాటించకపోవడం వల్ల కలిగే ప్రభావాన్ని మేము దృష్టిలో ఉంచుకుని , పిటిషన్లో లేవనెత్తిన ఇతర అంశా లలోకి వెళ్లవలసిన అవసరం లేదు. అందువల్ల, నివేదించిన విధంగా రిట్ ను జారీ చేయాలని ఆదేశిస్తూ మరియు పిటిషనర్ను వెంటనే విడుదల చేయాలని ఆదేశిస్తున్నాము.

రిట్ జారీ చేయబడినది.
పిటిషనర్ను విడుదలు చేయబడినది.